ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

# 1985 ఉగాది నవలల పోటీ

తెలుగులో కొత్తదనంతో కూడిన మంచి నవలలు రావాలనే ఆసక్తితో పాఠకుల సౌకర్యార్థం వారి మారుతున్న అభిరుచులకు అనుగుణంగా నవలల పోటీని నిర్వహిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. కొత్తతరం పాఠకులకి, రచయిత(త్రు)లకి ఈపోటీ ప్రోత్సాహకరంగా ఉంటుందని, లబ్ధప్రతిష్ఠులతోపాటు కొత్తతరం నవలా రచయిత(త్రు)లు కూడా ఉత్సాహంతో పాల్గొని మా ప్రయత్నం విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాము. ఈ ఏడాది పోటీలో ఒకే ఒక నవలకు రు. 5000/-లు బహుమతి ఇవ్వాలని నిశ్చయించాము.

ఈ పోటీలో ఉత్తమ సస్పెన్స్ థ్రిల్లర్ నవలను కొత్తగా ఇందు కోసం రాసినవి రచయిత(త్రు)ల నుంచి ఆహ్వానిస్తున్నాము. పాఠకులు హెచ్చు ఉత్కంఠతో చదివే నవలలను ఆదరిస్తున్నారని గ్రహించి అటువంటి నవలా రచనను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ పోటీ నిర్వహిస్తున్నాము. తెలుగు రచయిత(త్రు)లు ఈ అవకాశాన్ని వినియోగించుకొంటారని ఆశిస్తున్నాము.

## ఉత్తమ సస్పెన్స్ థ్రిల్లర్ ఒకే నవలకు బహుమతి రూ. 5,000/-

## నిబంధనలు

1) పోటీకి పంపే నవలలు ఫుల్‌స్కేప్ కాగితాలలో 150- 200 పేజీల మధ్య 200 పేజీలకు మించకుండా ఉండాలి.
2) కాగితానికి ఒక ప్రక్కనే సిరాతో స్పష్టంగా రాయాలి.
3) అనువాదాలు, అనుకరణలు పంపకూడదు.
4) పాఠకుల అభిరుచిని దృష్టిలో ఉంచుకుని బహుమతి పొందినవిగాక ఒకటి రెండు నవలలను సాధారణ ప్రచురణకు స్వీకరించే అవకాశం వుంది.
5) కవరుపైన "ఉగాది సస్పెన్స్ థ్రిల్లర్ నవలల పోటీకి" అని స్పష్టంగా రాయాలి.
6) అంగీకరించని వాటిని తిప్పి పంపడానికి వీలుగా తగినంత పోస్టేజి అతికించిన చిరునామా ఉన్న కవరు విడిగా రచనతోపాటు జతచేసి పంపాలి.
7) నవలల పోటీ ఫలితాలు మా సచిత్ర వారపత్రిక క్రోధన ఉగాది సంచిక 29-3-85లో ప్రకటిస్తాము. బహుమతి ఫలితాలను గురించి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు.
8) నవలల ఎన్నిక విషయంలో తుది నిర్ణయం సంపాదకునిదే. మీ నవలను—

ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్టుబాక్సు నెం. 712,
విజయవాడ—520 010 కి పంపాలి.

నవలలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ : 6-3-1985.

—ఎడిటర్

బుడగలు లేచి చిట్లుతున్న చప్పుడు సన్నగా వినబడింది . ఉండుండి వినబడుతోంది ఆ నిశ్శబ్దంలో.

"ఏదో పెద్ద చేపే. పెద్ద బుడగల్నే వదులుతున్నట్టుంది. అటు వద" అంటూ కంగారుగా ఆత్రుతతో అంది చిలక.

క్షణం సేపు చెవి నిక్కించి బుడగలు చిమ్ముతున్న చప్పుడిని విన్నాడు కొండడు.

"అవును.ఇవి గడ్డిలోని బుడగలుకావు. నీటి అడుగు నుండి వస్తున్నాయి. తొందర తొందరగా వస్తున్నాయి. మరీ లోతులో లేదు. ఈటె పోటుకి దొరుకుతాది" అని పడవని నడిచెయ్యకుండా గెడెయ్యకుండా వదిలాడు. పడవ గాలికి తేలుతూ కదుల్తోంది. పడవకి ప్రక్కనే అందు బాట్లో గుడగుడమని బుడగలు గుంపులు గుంపులుగా లేస్తున్నాయి. ఆ నిర్జన ప్రదేశంలో ఒళ్ళు ఙల్లు మంది చిలక్కి.

కొండడు ఈటె తీశాడు. ఇనప మొన పదును చూసి ఉమ్ము తగిలించాడు. బుడగల్లోనుంచి నీటిలోకి చీపి కళ్ళని మరింత కుదించుకుంటూ చూశాడు. కలక నీటిలో ప్రతిఫలిస్తున్న వెన్నెట్లో నాచు మొక్కల సందుల్లో నుంచి బురద నేల గజిబిజిగా కనిపిస్తోంది. నాచు మొక్కల్లో నుంచి బుడగలు వస్తున్నాయి. ఇంకా తీక్షణంగా చూశాడు....నల్లటి నాచు మొక్కల మధ్యలో మరింత నల్లటి నీడ కదులుతోంది—నీడ....బుడగలు ... ఈటె సర్దుకున్నాడు. నీట్లోకి మెల్లగా చప్పుడు కాకుండా దించుతున్నాడు....నీడ కదులు తోంది....నాచు మొక్కలనుంచి లేస్తోంది. ....నీడ....పెద్దనీడ తల. కొండడు ఊపిరి బిగబట్టాడు. కాళ్ళు నిలవన్నుకున్నాడు. బలాన్ని కేంద్రీకరించుకొని రెండు చేతుల తోనూ ఈటెను కదులుతున్న నీడ తల మీదికి కసుక్కున దింపాడు. ఈటె మొన గునపంలా బురదలోకి దూసుకు పోయింది. నీటి అడుగున పెద్ద సంచలనం. ఈటె ఊగిపోతోంది. చటపట చటపటమని నీళ్ళలో అలజడి. కొండడు అలానేఅదిమి పట్టి ఉంచాడు. చిలక కొండడి పక్క చేరి నీటిలోకి చూస్తోంది. రానురాను నీరు చేప రక్తంలోకి రంగు మారుతోంది. చిక్కటి నల్లటి చారలు నీటి మీద చిమ్ముతున్నాయి. ....నెత్తురు బుడగలు. నీటిలో కలవరం ఆగిపోయింది.

(సశేషం)